


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified
aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com
ఫోన్ : 0891- 2844000

ఫిబ్రవరి 5-11 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 53 | పేజీలు : 8






## ఏయూ వసతి గృహాలకు..

# కొత్తశోభ

- ఏడాదిలో రూపురేఖలు మార్చిన ఏయూ యంత్రాంగం
- ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి విజన్‌తో ముందడుగు
- కొత్తరూపు సంతరించుకున్న ఆర్ట్స్, సైన్స్, ఫార్మసీ, మహిళా, ఇంటర్నేషనల్ విద్యార్థుల వసతి గృహాలు
- కార్పొరేట్ లుక్‌పై విద్యార్థుల్లో ఆనందోత్సహాలు


వార్త 2 3 4 లో


బోధన, ఆవిష్కరణలు, సాంకేతిక అంశాల్లో కొత్త రికార్డులను నెలకొల్పుతున్న ఆంధ్ర విశ్వవిద్యాలయ యంత్రాంగం విద్యార్థుల వసతి కల్పనలోనూ ప్రత్యేకతను చాటుతోంది. వర్సిటీ ఉపకులపతి ఆచార్య పి వి జి డి ప్రసాద్ రెడ్డి మార్గ నిర్దేశంతో పెద్ద సంఖ్యలో కార్పొరేట్ స్థాయి వసతిని విద్యార్థులకు అందిస్తోంది. ఇందుకు అనుగుణంగా ఇటీవల పెద్ద ఎత్తున నూతన వసతి గృహాలను నిర్మించింది. దశాబ్దాల క్రితం వర్సిటీ నిర్మించిన పదుల సంఖ్యలోని చారిత్రక వసతి గృహాలకు కొత్త సొబగులు అద్దుతోంది. తద్వారా ఏయూ సైన్స్, ఆర్ట్స్, ఫార్మసీ కళాశాలల వసతి గృహాలతో పాటు మహిళ, ఇంటర్నేషనల్ విద్యార్థుల వసతి గృహాలకు కార్పొరేట్ లుక్ తీసుకొచ్చింది. ఐఐటీలు, సెంట్రల్ యూనివర్సిటీలకు దీటుగా బోధన, పరిశోధన అంశాలను పెంపొందిస్తూనే విద్యార్థుల సౌకర్యాలకు పెద్దపీట వేయాలనే వీసీ ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతోంది. ఆయా వసతి గృహాల విద్యార్థుల నుంచి సర్వత్రా మన్ననలు అందుకుంటోంది.

## దేశంలో తొలిసారి..

# ఏయూ కలిసి..!

- వర్క్ షాపు నిర్వహణకు ఏయూతో జతకట్టిన ఎఫ్‌డీఏ
- కరెంట్ గుడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాక్టీసెస్ అంశంపై 23, 24 తేదీలలో నిర్వహణ
- వివరాలు వెల్లడించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి
- ఫార్మా రంగంలో విప్లవాత్మక ప్రగతికి నాందని వెల్లడి




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** దేశంలోనే తొలిసారి ఫార్మా రంగంలో ప్రతిష్టాత్మక కార్యశాల నిర్వహించేందుకు అమెరికాకు చెందిన ఎఫ్‌బీఏ (ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) ఆంధ్ర విశ్వ విద్యాలయంతో జత కట్టింది. ఈ నెల 23, 24 తేదీలలో వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నారు. ఈ వివరాలను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఏయూ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియం వేదికగా 'కరెంట్ గుడ్ మానుఫాక్చరింగ్ ప్రాక్టీసెస్' అంశంపై ఈ సదస్సును నిర్వహిస్తామన్నారు. ఈ సదస్సుకు యుఎస్ డ్రగ్ రెగ్యులేటరీ వ్యవస్థ ఎఫ్‌డిఏ డ్రగ్ క్వాలిటీ డివిజన్ డైరెక్టర్ కార్మిలో రోసా హాజరై కీలకోపన్యాసం అందిస్తారన్నారు. ఫార్మ రంగంలో నియంత్రణ వ్యవస్థ పనితీరు, ఔషధ తయారీలో నూతన విధానాలు తదితర అంశాలపై ప్రసంగిస్తారన్నారు. సదస్సులో యుఎస్ ఎఫ్‌డిఏ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ రెబెక్కా ఫ్రెకూపర్, సీనియర్ పాలసీ అడ్వైజర్ బ్రూక్ హిగ్గిన్స్, సీనియర్ ఫార్మసూటికల్ అసెసర్ అదితి ఠాకూర్, ఓఆర్ఏ నేషనల్ ఎక్స్‌పర్ట్ జోస్ మెలెంజ్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు.

సదస్సుకు ప్రముఖ ఫార్మసీ సంస్థలకు


తరువాయి 6లో


## ఆవిష్కరణ మీది...

# ప్రోత్సాహం మాది..!

- కొత్త అంశాలలో పరిశోధనలకు ఐఓసిఎల్ పరిశోధన విభాగం డైరెక్టర్ రామ్ కుమార్ ఆహ్వానం
- వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సమక్షంలో ఐఓసీఎల్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** కొత్త అంశాలలో పరిశోధనలకు ఆవిష్కరణలకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసీఎల్) అన్నింటా ప్రోత్సాహం అందిస్తుందని ఆ సంస్థ రీసెర్చ్ డెవలప్‌మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఎస్.వి రామ్ కుమార్ అన్నారు. ఇటీవల ఆయన ఏయూను సందర్శించి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయ్యారు. ఏయూ పూర్వ విద్యార్థి అయిన రామ్ కుమార్‌ను వర్సిటీ తరపున వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు. అనంతరం పాలక మండలి సమావేవ మందిరంలో ఏయూ అధికారులు, ఆచార్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ కుమార్


తరువాయి 6లో

# ఏయూ వసతి గృహాలకు కొత్త శోభ




## సరికొత్తగా... నాగార్జునకు

చారిత్రాత్మక నాగార్జున వసతి గృహానికి ఆంధ్రవిశ్వవిద్యాలయం మెరుగులు దిద్దింది. 1966లో ఈ వసతి గృహాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్మించింది. ఈ హాస్టల్‌లో 208 గదులతో పాటు 12 చోట్ల టాయిలెట్స్ ఉన్నాయి. వసతిగృహంలో నివాసముండి వర్సిటీలో విద్యనభ్యసించిన ఎంతో మంది ఉన్నత పదవులను, ఉద్యోగాలను అధిరోహించారు. అయితే దశాబ్ధాలుగా ఆధునీకరణకు నోచుకొని ఈ వసతిగృహాన్ని ఏయూ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసింది. రూ.75 లక్షలతో ఈ వసతి గృహం ఆధునీకరణ పనులు చేపట్టారు. హాస్టల్ స్లాబ్‌తో పాటు భీమ్స్ ఆధునీకరించారు. దీంతో పాటు కిచెన్, డైనింగ్, టాయిలెట్స్ ఆధునీకరణ, వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులు చేపట్టారు. ఆయా పనులు పూర్తిస్థాయిలో జరగ్గా కొత్త రంగులతో ఈ వసతి గృహం నూతన శోభను సంతరించుకుంది.










ఆధునీకరించిన విద్యా తరంగిణి విహార్

## విద్యాభవన్ టు.. విద్యాతరంగిణి విహార్

గత కొన్నేళ్లుగా ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రవేశాలు పొందుతున్న విద్యార్థుల్లో యువతుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. దీంతో యువతలకు వసతి గృహాల కొరత ఏర్పడటంతో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఈ ఏడాది ముందుగానే ఏర్పాట్లుకు కార్యచరణ ప్రారంభించారు. గతంలో ఎడ్యుకేషన్ విభాగంగా సేవలందించిన విద్యా భవన్‌ను పూర్తిస్థాయిలో విద్యార్థినుల వసతి గృహంగా మార్చారు. రూ.41 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని ఆధునీకరించి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించారు. బిల్డింగ్ రేనోవేషన్, కాంపౌండ్ వాల్, న్యూ టాయిలెట్స్, సీసీ రోడ్డు, కాట్స్ వంటి సౌకర్యాలతో పాటు పెయింటింగ్స్ వేసి శరవేగంగా వసతిగృహాన్ని అందుబాటులోకి తెచ్చారు. గతంలో ఉన్న ఈ భవనానికి ఉన్న పేరు కనుమరుగు కాకుండా ఈ వసతి గృహానికి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి విద్యాతరంగణ విహార్‌గా నామకరణం చేశారు.




నూతనంగా నిర్మించిన కాంపౌండ్ వాల్



నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు




## శాతవాహనకు... కార్పోరేట్ లుక్

రూ.1.80 భారీ వ్యయంతో ఏయూ యంత్రాంగం ప్రతిష్టాత్మక శాతవాహన వసతి గృహాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించింది. 200కు పైగా గదులు ఉన్న ఈ వసతి గృహం 500 మందికి పైగా వర్సిటీ విద్యార్థులు వసతి కల్పిస్తోంది. ఈ నేపధ్యంలో పూర్తిస్థాయిలో ఈ హాస్టల్‌ను ఆధునీకరించడంతో పాటు కార్పోరేట్ లుక్‌తో తీర్చిదిద్దారు. మూడు ఫ్లోర్‌ల ఈ వసతి గృహానికి పూర్తిస్థాయిలో రేనోవేషన్, టాయిలెట్స్, ఫ్లోరింగ్, డోర్స్, విండోస్ నిర్మాణ పనులు చేశారు. అనంతరం సరికొత్త రంగులతో పెయింటింగ్స్ వేసి వసతి గృహాన్ని కార్పోరేట్ లుక్ తీసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వసతి గృహం సౌకర్యాల విషయంలో వర్సిటీలో మిగతా వసతి గృహాలకు ఆదర్శంగా నిలుస్తోంది.











అధునాతన ఫార్మసీ మహిళల వసతి గృహం

## రూ.1.90 కోట్లుతో పార్మశీ వసతిగృహం...

ఆధునాత హంగులతో ఈ వసతి గృహాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం పార్మశీ కళాశాల విద్యార్థినులకు ప్రత్యేక వసతిగృహం అందుబాటులోకి తేవాలనే వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి విజన్‌లో భాగంగా ఈ వసతి గృహాన్ని తీర్చిదిద్దారు. గతంలో పస్ట్ ఫ్లోర్ నిర్మాణం కలిగివున్న ఈ భవనానికి రూ.1.90 కోట్లుతో మరో రెండు ఫ్లోర్‌ల నిర్మించడంతో పాటు 30 రూమ్స్‌ను నిర్మించారు. కిచెన్, వాటర్ ట్యాంక్స్, ఫ్లోరింగ్, టాయిలెట్స్, డాయినింగ్ హాల్‌తో పాటు పూర్తిసాయి పెయింటింగ్ ఇలా సకల సౌకర్యాలు ఈ వసతి గృహంలో కల్పించారు. ఈ వసతి గృహానికి కూతవేటు దూరంలోనే ఏయూ పార్మశీ కళాశాల ఉండటంతో విద్యార్థినులకు దగ్గరగా ఉండే విధంగా ఈ వసతి గృహాన్ని పార్మశీ మహిళ విద్యార్థినులకు కేటాయించారు.


అధునాతన ఫార్మసీ మహిళల వసతి గృహం



అధునాతన డైనింగ్ హాల్




## విదేశీ విద్యార్థుల వసతిగృహానికి హంగులు

హాస్టల్స్ ఆధునీకరణలో భాగంగా ఎంవీపీ కాలనీ సెక్టార్ 10లోని ఇంటర్నేషల్ విద్యార్థుల వసతి గృహానికి ఆంధ్రవిశ్వవిద్యాలయం కొత్త హంగులు అద్దింది. రూ.12 లక్షలతో ఈ వసతి గృహాంలో ఆధునీకరణ పనులు నిర్వహించారు. పలు రూమ్స్ నిర్మాణంతో పాటు సెక్యూరిటీ అవుట్ పోస్ట్, కిచెన్ ఆధునీకరణ, టాయిలెట్స్ ఆధునీకరణ చేపట్టారు. దీంతో పాటు వసతి గృహానికి పూర్తిస్థాయిలో పెయింటింగ్ పనులు నిర్వహించి సర్వావగ సుందరంగా తీర్చిదిద్దారు. వర్సిటీలో వివిధ కోర్సుల్లో విద్యనభ్యసిస్తున్న విదేశీ విద్యార్థులు ఇక్కడ వసతి పొందుతున్న నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు సైతం చేశారు. దీంతో ప్రస్తుతం ఈ వసతి గృహనం కొత్త లుక్‌తో ఆకట్టుకుంటొంది.


ఆధునీకరించిన కారిడార్


వసతి గృహంలో ఏర్పాటు చేసిన మంచాలు


ఆధునీకరించిన వాష్‌రూమ్



ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకోసం కొత్తగా నిర్మించిన అధునాత హాస్టల్

## రూ.4.5 కోట్లుతో కొత్త హాస్టల్

సీబీఐ కూడలి విద్యా హాస్టల్ సమీపంలో 4.5 కోట్లుతో నూతన వసతి గృహాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్మించింది. మూడు ఫోర్లుగా ఈ వసతి గృహాన్ని తీర్చిదిద్దారు. 92 రూమ్స్, 2 కామన్ హాల్స్ ను అభివ-ద్ధి చేశారు. ఆధునాతనంగా డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టారు. దీంతో పాటు ఒక్కో ఫ్లోర్‌లో 10 టాయిలెట్స్, 10 వాస్ రూమ్‌లను నిర్మించారు. ప్రస్తుతం వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు ఈ కొత్త హాస్టల్‌లో వసతి కల్పించారు. ఆధునాతన ఫ్లోరింగ్‌తో పాటు పెయింటింగ్స్‌తో ఈ భవనాన్ని ఏయూ ఇంజినీరింగ్ విభాగం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. రూసా నిధుల్లో భాగంగా ఈ ఆధునీకరణ పనులు చేపట్టి ఆంధ్రవిశ్వవిద్యాలయం అందుబాటులోకి తెచ్చింది.


ఆధునీకరించిన వాష్‌రూమ్


ఆధునీకరించిన డైనింగ్ హాల్







## సైన్స్ హాస్టల్‌కు మహర్దశ

ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల హాస్టల్స్‌ను పూర్తిస్థాయిలో ఆధునీకరించింది. దశాబ్ధాల చరిత్ర ఉన్న హార్షవర్ధన, వినయ విహార్, ఆశోక వర్ధన, వివేక విన్యాస్ వసతి గృహాలను పూర్తిస్థాయిలో ఆధునీకరించి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చింది. ఆశోక వర్ధనను రూ.20 లక్షలతోను, వినయవిహార్‌ను రూ.10 లక్షలతో ను, హార్షవర్ధనను రూ.10 లక్షలతో ను వివేక్ విన్యాస్‌ను రూ. 5 లక్షలతోను అభివృద్ధి చేశారు. ఆయా వసతి గృహాల్లో అధునాతన ఫ్లోరింగ్ నిర్మాణంతో పాటు టాయిలెట్స్‌ను ఆధునీకరించారు. హాస్టల్స్‌కు రంగులు వేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దీంతో పాటు ఆయా హాస్టల్ విదార్థులు భోజన సౌకర్యాలు కల్పించే ఎస్1, ఎస్2 మెస్‌లలో రూ.10 లక్షలతోను, ఎస్3, ఎస్4 మెస్‌లలో రూ.4 లక్షలతోను డాయినింగ్, కిచన్‌లను ఆధునీకరించారు.










## రూ.40లక్షలతో ఆధునీకరణ

మహారాణిపేటలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం మహిళల వసతి గృహాన్ని పూర్తి స్థాయిలో ఆధునీకరించారు. ఈ ఆధునీకరణ పనుల్లో భాగంగా పలు బ్లాకుల్లో అత్యాధునిక సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. వివిధ బ్లాకులు ఆధునీకరణకు వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. విద్యార్థులకు సరిపడా వసతులు కల్పించడమే ధ్యేయంగా బ్లాకుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో మహిళా విద్యార్థుల ప్రవేశాలు ఎక్కువగా ఉన్నందున 400 మంది విద్యార్థినులను వర్సిటీ క్యాంపస్‌లోనే నాగార్జుల వసతి గృహం బ్లాక్ కు వీసీ ప్రసాదరెడ్డి సూచనల మేరకు మార్చడం జరిగింది. ప్రతి విద్యార్థినికి వసతి సౌకర్యం కల్పించాలని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సూచనల మేరకు శరవేగంగా ఏర్పాట్లు చేయడం జరిగింది.







## ప్రతి విద్యార్థికి వసతి



ఈ ఏడాది విద్యార్దినుల సంఖ్య ఆంధ్రవిశ్వవిద్యాలయంలో భాగా పెరిగింది. దీంతో విద్యార్దినిలకు వసతి గృహాల కొరత ఏర్పడింది. అయితే వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి గారి సూచనలతో సరవేగంగా స్పందించాం. గత కొన్నేళ్లుగా వర్సిటీ ప్రవేశాల్లో విద్యార్థినుల సంఖ్యం భారీగా పెరుగుతున్న నేపథ్యంలో వీసీ ప్రసాదరెడ్డి ముందుచూపుతో కొన్ని వసతిగృహాలను విద్యార్థులు రాకముందే సిద్ధం చేశారు. దీంతో ఆయని ఆదేశాల మేరకు సైన్స్ విద్యార్థులను కొత్త హాస్టల్స్‌కు మార్పు చేశాం. ఏ విద్యార్థినికి వసతి లేదు అనే మాట రాకుండా వీసీ గారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నాం. అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించాం. మహిళ వసతి గృహాలను సైతం వర్సిటీ యంత్రాంగం పెద్ద ఎత్తున ఆధునీకరించింది. దీంతో అన్ని సౌకర్యాలను వినియోగించుకుంటూ విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో విద్యనభ్యసిస్తున్నారు.

– డాక్టర్ ఏ.పల్లవి, చీఫ్ వార్డెన్ ,
ఉమెన్స్ హాస్టల్స్, ఆంధ్రవిశ్వవిద్యాలయం

## ఆనందం వ్యక్తం చేస్తున్నారు



హాస్టల్స్‌ను ఆధునీకరించడం పట్ల విద్యార్థులు పెద్ద ఎత్తున ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సైన్స్ కళాశాల పరిధిలో దాదాపు అన్ని వసతిగృహాలను రెనోవేట్ వేయడం జరిగింది. ఆశోకవర్ధన, హర్షవర్ధన, వినయ విహార్, వివేక్ విన్యాస్ హాస్టల్స్‌ను రూ. లక్షలు ఖర్చు చేసి ఆంధ్రవిశ్వవిద్యాలయ యంతాా్రంగం ఆధునీకరించింది. ఆయా పనులను ఏయూ ఇంజినీర్స్ సకాలంలో పూర్తిచేసిన విద్యార్థులకు అందుబాటులోకి తేవడం జరిగింది. దీంతో విద్యార్థులు ప్రవేశాల నాటికి సకల సౌకర్యాలతో వసతి గృహాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం ఆయా వసతి గృహాల్లో సౌకర్యాలు పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అన్ని వసతిగృహాల్లోను టాయిలెట్స్‌ను, వాటర్ ట్యాంకులను పూర్తిస్థాయిలో ఆధునీకరించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. దీంతో పాటు మెస్‌లు, డైనింగ్ హాల్‌లకు కొత్త లుక్ తీసుకురావడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– డాక్టర్ రమేష్‌బాబు, చీఫ్ వార్డెన్,
సైన్స్ కళాశాల హస్టల్స్, ఆంధ్రవిశ్వవిద్యాలయం

## ఆర్ట్స్ హాస్టల్స్‌కు కార్పోరేట్ లుక్



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ కళాశాల పరిధిలో ఉన్న నాగార్జున, శాతవాహన హాస్టల్స్‌కు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ హాస్టల్స్‌లో వసతి పోందిన అనేక మంది ప్రస్తుతం రాజకీయవేత్తలు, వ్యాపారులుగా ఉన్నత స్థానాల్లో ఉన్నారు. పలు సందర్భాల్లో ఏయూకు వచ్చిన వారంతా కచ్చితంగా వారు వసతి పొందిన ఈ హాస్టల్స్‌ను సందర్శిస్తూ, వారి విద్యార్థి దశలోని తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు. అంతటి ప్రాధన్య మున్న ఈ హాస్టల్స్‌కు వీసీ ప్రసాదరెడ్డి గారి ఆదేశాలతో మహార్ధశ కలిగింది. ఆయన మార్గదర్శకాలతో దశాబ్ధాలుగా పూర్తిస్థాయి ఆధునీకరణకు నోచుకొని ఈ హాస్టల్స్ నేడు కార్పోరేట్ లుక్‌ను సంతరించుకున్నాయి. రూ.లక్షలు వెచ్చించి ఈ హాస్టల్స్‌ను సకల సౌకర్యాలు కల్పించారు. అధునాతన ఫ్లోరింగ్, టాయిలెట్స్‌తో పాటు వాటర్ ట్యాంక్స్ ఆధునీకరించి పెయింటింగ్ వేశారు. దీంతో సౌకర్యాలు, ఆధునీకరణ పట్ల విద్యార్థులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

– డాక్టర్ వీర్రాజు, చీఫ్ వార్డెన్,
ఆర్ట్స్ అండ్ కామర్స్ హాస్టల్స్, ఆంధ్రవిశ్వవిద్యాలయం

# ఉపాధి అవకాశాలు సృష్టించే స్థాయికి ఎదగాలి

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల స్వాగత సభలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఉపాధి అవకాశాలను సృష్టించే స్థాయికి ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులు ఎదగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఏయూ ఆర్ట్స్, కామర్స్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన స్వాగత సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధికోసం ఎదురుచూడకుండా ఉపాధి అవకాశాలను సృష్టించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా, ఆవిష్కర్తలుగా మారాలని సూచించారు. దీనికి అవసరమైన వ్యవస్థను విశ్వవిద్యాలయంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. క్రమశిక్షణకు వర్సిటీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్లేస్‌మెంట్ సంఖ్య పెరగడం, అధిక వేతనాలతో ఉద్యోగాలను సాధించడం చూస్తున్నామన్నారు.

ఆర్ట్స్ కళాశాలకు పునరుజ్జీవనం, పూర్వ వైభవం కలుగుతోందన్నారు. కళాశాల పరిధిలో 97 శాతానికి పైగా సీట్లు భర్తీ కావడం దీనికి నిదర్శనమన్నారు. మల్టీ డిసిప్లేనరీ విశ్వవిద్యాలయంగా ఏయూ నిలుస్తోందన్నారు. ఏయూను తమ ఉన్నత విద్య వేదికగా ఎంపిక చేసుకున్న ప్రతీ విద్యార్థిని అభనందిస్తున్నామన్నారు.

వర్సిటీ కార్యంపస్‌లో 6 విధాలైన స్టార్టప్ ఎకోసిస్టంను అభివృద్ది చేసిన విధానాన్ని వివరించారు. 21 శతాబ్ధపు నైపుణ్యాలను యువతలో పెంచే విధంగా ప్రత్యేకంగా నైపుణ్య కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. నేడు అవకాశాల కాలం నడుస్తోందని, వీటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. నూతన సవాళ్లు, నూతన అవకాశాలను సైతం విసురుతాయన్నారు.

కార్యక్రమంలో ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు, ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, విభాగాధిపతులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.





## హెల్త్ గైడ్,హ్యాండ్‌బుక్ ఆవిష్కరణ

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్ర యూనివర్సిటీ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి హెల్త్ గైడ్ కమ్ హ్యాండ్‌బుక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈ హ్యాండ్‌బుక్‌లో రాష్ట్ర స్థాయిలో పెన్షనర్స్‌కు ఉపయోగపడే విధంగా పలు విషయాలు పొందుపరిచారన్నారు. హెల్త్ కార్డుద్వారా సేవలు పొందేందుకు ఈ పుస్తకం చక్కగా ఉపయోగపడుతుందన్నారు. ఇందులో వ్యాధుల వివరాలు, ప్యాకేజీలు, ఏ వ్యాధికి ఏ హాస్పిటల్‌కి వెళ్లాలి అనే వివరాలు, హాస్పిటల్ ఫోన్ నెంబర్లు పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కిషోర్‌బాబు, పెన్షనర్స్ అధ్యక్షుడు గొలగాని అప్పారావు, గౌరవ అధ్యక్షుడు టి. సైదయ్య, జనరల్ సెక్రటరీ సి.నాగశేఖరరెడ్డి, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్, పలువురు పెన్షనర్లు పాల్గొన్నారు.




## పీహెచ్‌డీలో అడ్మిషన్లకు నోటిఫికేషన్

ఏయూ న్యూస్, ఫిబ్రవరి : షెడ్యూల్ ప్రకారం, APRCET-2022, Ph.D లో అడ్మిషన్ల కోసం ఈనెల 9 నుండి రెండవ దశ (చివరి దశ) కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల అయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, పరిశోధన కేంద్రాలు మరియు అనుబంధ కళాశాలలు 2022 సంవత్సరానికి సైన్స్,ఆర్ట్స్, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్, ఫైన్ ఆర్ట్స్, ఎడ్యుకేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్, లైబ్రరీలో అందించే ప్రోగ్రామ్‌లు (పూర్తి సమయం మరియు పార్ట్ టైమ్ రెండూ) సైన్సెస్, కామర్స్ అండ్ మేనేజమెంట్, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, లా, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ మొదలైన అభ్యర్థులు ఫేజ్-1లో సీటు కేటాయించబడి, తమ పాఠ్యాంశం మార్చుకోవడానికి ఆసక్తి ఉన్నవారు, బి) ఫేజ్-1లో ఎంపికలు చేసి సీటు కేటాయించనివారు, మరియు సి) ఫేజ్-II కౌన్సెలింగ్ కోసం కొత్తగా నమోదు చేసుకున్న వారు APRCET-2022 ద్వారా కేటాయింపు పొందడానికి చివరి కౌన్సిలింగ్ దశలో పాల్గొనవచ్చని, అభ్యర్థులందరూ APRCETకి సంబంధించిన ధృవీకరించబడిన సమాచారం కోసం https://sche.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కన్వీనర్ ఆచార్య డి.అప్పలనాయుడు సూచించారు.

### 2వ దశ APRCET-2022 అడ్మిషన్ల షెడ్యూల్

వెబ్ కౌన్సెలింగ్ నమోదు, సర్టిఫికెట్ల అప్‌లోడ్ 09-02-2023 నుండి 11-02-2023 వరకు. ఆన్‌లైన్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ 10-02-2023 నుండి 12-02-2023 వరకు. వెబ్ ఎంపికలు 13-02-2023 నుండి 15-02-2023 వరకు.వెబ్ ఎంపికల మార్పు 15-02-2023
17-02-2023 సాయంత్రం 6.00 గంటల తర్వాత సీట్ల కేటాయింపు
సంబంధిత విశ్వవిద్యాలయాలు/కళాశాలల్లో 20-02-2023 నుండి 24-02-2023 వరకు రిపోర్ట్ చేయాలన్నారు.

## భగవంతుడు ప్రపంచానికి సాటిలేని ధర్మాన్ని అందించాడు




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** భగవంతుడు ప్రపంచానికి సాటిలేని ధర్మాన్ని అందించాడని, అందరూ ఆచరించే ఆనందానికి, శాంతికి మార్గమే బుద్ధుడి మహాబోధి సొసైటీ అని అ సొసైటీ ప్రతినిధి ఘోసిత భంటే అన్నారు. మహాబోధి ధాన్యం, ధమ్మకేంద్రం సమన్వయకర్త ఘోసితో భంటే, ధమ్మాధికారి రావూరి విజయకుమార్ ఆంధ్రా యూనివర్సిటీలోని గాంధియన్ స్టడీస్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధార్మచరణ అనేది ఏ మతానికో, కులానికో పరిమితం కాదని, హృదయంలో శాంతిని సాధించేందుకు ఎవరైనా ఆచరించవచ్చని తెలిపారు. మహాబోధి కేంద్రం ఏడాది పొడవునా ధ్యానం ధమ్మ అధ్యయన కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. గాంధేయ అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ మాట్లాడుతూ ఈ కేంద్రంలో గాంధీ, బుద్ధుడిపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలిండియా రేడియో నుంచి సాంబశివరావు, డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్, సాఫ్ట్‌స్కిల్ ఫాకల్టీ హాజరయ్యారు.



# ఈ వారం డాక్టరేట్లు

## కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో వి. రాముకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రయూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో వి. రాముకు డాక్టరేట్ లభించింది. డాక్టర్ కేవీ రమణమూర్తి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈయనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు. రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ కె.విరమణ మూర్తి, విభాగాధిపతి ప్రొఫెసర్ రవి తదితరులు రామునుకు అభినందించారు.

## యోగా విభాగంలో కొమ్మారెడ్డి శ్రావణి డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా కేంద్రం పరిశోధక విద్యార్థిని కొమ్మారెడ్డి శ్రావణికి డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు కె.రమేష్ బాబు పర్యవేక్షణలో 'ఎఫెక్ట్ ఆఫ్ హఠ యోగ ప్రాక్టీసెస్ ఆన్ బాడీ కాంపోజిషన్, పల్మనరీ ఫంక్షన్స్ అండ్ కాగ్నిటివ్ ఫంక్షన్స్ ఎమాంగ్ హెల్త్ కేర్ స్టూడెంట్స్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను శ్రావణి స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రావణిని విభాగ గౌరవ సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో లంక అలేఖ్యకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్ర యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో లంక అలేఖ్యకు డాక్టరేట్ లభించింది. విభాగాధిపతి ఆచార్య పి. రాజేష్‌కుమార్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను అలేఖ్యకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో అలేఖ్యకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు. అదే విధంగా విభాగం ఆచార్యుల, పరిశోధక విద్యార్థులు అలేఖ్యకు అభినందనలు తెలిపారు.

# పూర్వ విద్యార్థితో ఒక మాట

## ఏయూ సరస్వతి నిలయం

## డాక్టర్ రత్నం చిట్టూరి

**నార్త్ సౌత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు**

**ఆంధ్రాయూనివర్శిటి ప్రతిభా వంతులకు, మేధావులకు నిలయం. ఎంతో మంది విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్ది ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత ఏయూ సొంతం. వారు ఉన్నత ఉద్యోగాల్లోను రాజకీయ ప్రముఖులగాను, శాస్త్రవేత్తలుగాను, వ్యాపార వేత్తలుగాను, సామాజిక సేవకులుగాను పేరు ప్రఖ్యాతులు సంపాదించి ఎందరో ఇక్కడ నుంచి ప్రతిభా వంతులుగా ఎదిగారు. ఇలాంటి వారిలో కొందరిని ఏయూ లుక్స్ ద్వారా ప్రతి వారం పరిచయం చేయడం అభినందనీయం. 1960-65 బ్యాచ్ ఆంధ్రాయూనివర్శిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో మెకానికల్ ఇంజనీరింగ్ లో బ్యాచిలర్స్ బి.ఇ డిగ్రీ ని డాక్టర్ రత్నం చిట్టూరి సాదించారు.**

ఏయూ న్యూస్, జనవరి: డాక్టర్ రత్న చిట్టూరి పశ్చి గోధావరి జిల్లా వేలివెన్ను జన్మించారు. ప్రాధమిక విద్య అదే జిల్లాలో చేసారు. 1960–65లో ఆంధ్రాయూనివర్శిటిలో మెకానికల్ ఇంజనీరింగ్ బ్యాచిలర్స్ బి.ఇ డిగ్రీ లభిచింది. డాక్టర్ రత్నం చిట్టూరి నార్త్ సౌత్ పౌండేషన్ వ్యవస్థాపకులు న్యూయార్క్ యూనివర్శిటి నుంచి ఆపరేషన్స్ రీసెర్చ్‌లో 1973 లో పిహెచ్‌డి చేసారు. చదువు పూర్తియిన వెంటనే యుఎస్ఎ లో ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ కాన్సాస్ స్టేట్ యూనివర్శిటిలో మాస్టర్స్ (ఎం.ఎస్) పూర్తిచేసారు. డాక్టర్ రత్నం చిట్టూరి అనేక ఫార్చ్యున్ వివిధ కంపెనీలకు పనిచేసారు. 30 సంవత్సరాల పాటు అనేక స్టార్టప్ లలో పనిచేసారు. కంపెనీలలో బిపి, గల్ఫ్, వెస్టన్, జనరల్ మోటార్స్ ఫస్ట్ చికాగో, జెపి మోర్గాన్ చేజ్ ఉన్నాయి. ప్రస్తుతం భారతదేశంలోని ఇండిక్ అకాడమీలో గవర్నింగ్ కౌన్సిల్ లో ఉన్నారు. ప్రపంచ స్థాయికి చేరువయ్యారు.

### కుటుంబ నేపధ్యంలో

డాక్టర్ రత్నం చిట్టూరి యుఎస్ఎ లో ఉంటూ వివాహం చేసుకున్నారు. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరంతా వెల్ సెటిల్డ్, ప్రస్తుతం యుఎస్ఎ చికాగో బర్ రిడ్జ్‌లో ఉంటున్నారు. డాక్టర్ రత్నం చిట్టూరి లాభాపేక్ష లేని కార్యక్రమాలు స్థాపకుడు పేరు తెచ్చుకున్నారు. నార్త్ పౌండేషన్ 1989 లో స్థాపించారు. పిల్లల వీడియోలు, అశోక ఐఎస్ఎ వద్ద స్వయం కృషి ఎండోమెంట్ సామాజిక పారిశ్రామిక వేత్త మార్పు తయారీదారుల ప్రమోటర్, అమ్మమ్మకథలు, వెస్టన్ ఇండాలజీపై పరిశోధన భారతదేశం వెలుపల నాలెడ్జ్ బదిలీపై పరిశోధన, పురాతన కాలం నుంచి భారతదేశం నుంచి భారతీయు వలసలపై పరిశోధన, భారతీయ నాగరికత డిఎన్ఎ పై పరిశోధన, వేద మంత్రోచ్ఛారణ యొక్క ఆంటాలజీ వర్గీకరణపై పరిశోధన, శ్రుతి, స్మృతి పరిణామంపై పరిశోధనను విరివిగా చేసారు. పెరల్స్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్. 1989లో డాక్టర్ చిట్టూరి నార్త్ సౌత్ ఫౌండేషన్ స్థాపించారు. దేశంలోని నిరుపేదలకు సహాకారం అందించే విధంగా కృషి చేస్తున్నారు. నిరుపేద విద్యార్థులు చదివేందుకు స్కాలర్‌షిఫ్‌లను అందించండానికి 1989 లో 1 కేంద్రం నుంచి స్కాలర్ షిఫ్ ను ప్రారంబించి నార్త్ సౌత్ లలో ఇప్పుడు దేశం అంతటా ఇరవై కేంద్రాలను కలిగి సంవత్సరానికి దాదాపు 2,500 మందికి స్కాలర్ షిప్ లను అందిస్తోంది. ఇంతవరకు 25 వేలకు పైగా స్కాలర్ షిప్‌లను అందించారు. 1993లో డాక్టర్ మురళీ గవిని సారథ్యంలో నార్త్ సౌత్ యుఎస్ లో భారతీయ అమెరికన్ పిల్లలలో అకడమిక్ ఎక్సలెన్స్ ను ప్రోత్సహించే మార్గంగా విద్యా పోటీలను నిర్వహించడం ప్రారంబించింది. ఇది దేశ వ్యాప్తంగా 90 కంటే ఎక్కువ కేంద్రాలకు పెరిగింది. సంవత్సరానికి 16 వేలు మంది రిజిస్ట్రేంట్‌లకు సేవలు అందిస్తోందన్నారు. 1993 లో స్పెల్లింగ్ బీతో ప్రారంబించి పదజాలం గణితం, సైన్స్ బౌగోళికం, చరిత్ర, వ్యాసరచన, పబ్లిక్ స్పీకింగ్, లో పోటీలను చేర్చడానికి ఇది అనేక ఏళ్లుగా విస్తరించింది. మొత్తంగా నార్త్ సౌత్ వేలాది మందికి రిజిస్ట్రెంట్ లకు సేవలుఅందించడం జరిగింది. 1వ తరగతి నుంచి 12 తరగతుల పిల్లలకు స్కాలర్ షిప్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు ప్రతిభ కు సహాయపడటానికి ఇది వర్క్ షాప్ లు ఆన్ లైన్ ఎడ్యుకేషన్ గేమ్‌లు, ఇంగ్లీష్, గణితం, సైన్స్, స్టాటస్టిక్, జియోగ్రఫీ, యూనివర్సల్ వాల్యూస్, లైఫ్ స్కిల్స్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ కాలేజీ అడ్మిషన్స్ ప్లానింగ్ లలో ఆన్ లైన్ కోచింగ్‌లను అందిస్తుంది. ఆన్‌లైన్ కోచింగ్ ప్రోగ్రామ్ సంవత్సరానికి దాదాపు నాలుగు వేలు మంది విద్యార్థులు 250 కంటే ఎక్కువ మంది వాలంటీర్ టీచర్ల నుంచి సిస్వార్థమైన సేవలను అందిస్తోంది. యుఎస్ లోని విద్యా కార్యకలాపాల ద్వారా సంపాదించిన పైకం దేశంలో కళాశాల స్కాలర్ షిప్ లకు నిధులు సమకూర్చడానికి ఉపయోగించబడుతుంది. ఇది విజయవంతమైనదిగా తెలిపారు. డాక్టర్ రత్నం చిట్టూరి గ్రామీణ భారత దేశానికి సుస్థిరమైన ప్రయోజనాన్ని తీసుకు రావడానికి ఈ ఎండోమెంట్ లో చాలా మంది చేరి సహకరించాలనే ఆశతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పిల్లలు వీడియోలు, యానిమేషన్ ఇతర మార్గాల ద్వారా విడియోలను రూపొందించి భారతీయ సంతతికి చెందిన పిల్లలలో పూర్తి అవగాహన ప్రశంసలు పోందేందుకు వారి ప్రాచీనులు అనేక రంగాలలో సాదించిన విజయాలు, భారతీయ నాగరికత నిజమైన చరిత్ర ప్రపంచ వాణిజ్యం సంస్కృతికి భారత దేశం యొక్క సహాకారం అందించేందుకు కృషి చేయడం జరుగుతుంది. పూర్వీకులు వారి మాతృభూమి లో సాధించిన విజయాల గురించి భారతీయ ప్రవాసుల పిల్లలకు అవగాహన కల్పించడానికి ఈ ప్రాజెక్టులో ఇంకా చాలా మంది చేరి సహకరించేందుకు కృషి చేస్తారని ఆశతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

### అమ్మమ్మ కథలు

భారతీయ జ్ఞాన వ్యవస్థ అనేక పద్ధతుల ద్వారా తరం నుండి తరానికి ప్రసారం చేయబడింది. రెండు ప్రముఖమైనవి, శాస్త్రాలు వేదాలు, ఇతిహాస పురాణాలు చాలా పరిమిత ప్రాధాన్య కల్పించడం జరిగింది. శాస్త్రాలు సులువుగా అందుబాటులో లేని కారణంగా సంస్కృత భాష చాలా గ్రామాలలో ప్రముఖంగా ఉపయోగించబడనందున అమ్మమ్మ కథలు ద్వారా జ్ఞానం ప్రసారం చేయబడింది. ఇక్కడ అమ్మమ్మను రూపకంగా ఉపయోగించినప్పుడు తాతలు, తల్లిదండ్రులు మేనమామలు సహస్రాబ్దాలుగా ఈ ప్రసారాన్ని చేస్తున్నారు. ఉమ్మడి కుటుంబాల వాడుకలోలేని ప్రస్తుతం వాతావరణంలో మాతృభాషలో సంగ్రహించే చిన్న విడియోల ద్వారా అమ్మమ్మ కథలను సేకరించి వాటిని జాబితా చేయడం తమ ఉద్దేశ్యంగా తెలిపారు.



డాక్టర్ రత్నం చిట్టూరి

### విద్యార్థులకు సూచనలు

ఆంధ్రవిశ్వవిద్యాలయం లో చదువుతున్న విద్యార్థులు తమ పరిజ్ఞానం పెంచుకునే విధంగా తరచూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలి. తరగతులు రెగ్యులర్ గా హాజరు కావాలి. ఎప్పటికప్పుడు ఆచార్యులు తెలిపిన పాఠ్యాంశాలను గుర్తిపెట్టుకుని మననం చేసుకుని ప్రతిభ సాదించాలి.

### వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి వారికి

ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వారికి ధన్యవాధాలు, పూర్వవిద్యార్థులు వారి అభివృద్ధి గురించి ఏయూ లుక్స్‌లో ప్రతి వారం ముద్రించడం ప్రశంసనీయం, ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఇప్పటికే పూర్వ విద్యార్థుల సమావేశాల్లో తెలియజేసారు. వర్సిటిలో భవనాలు నిర్మాణాలు, స్థలాలు అభివృద్ధితోపాటు అన్యాక్రాంతం అయిన భూములు వర్సిటీకి రప్పించి ఏ అధికారి చేయలేని పనిని ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఎంతో భాధ్యతతో నిర్వహించడం హర్షించాల్సిన విషయం. అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారాం చుట్టి వర్సిటి అభివృద్ధి పథంలో నడిపించే విద్యావేత్తగా పేరు తెచ్చుకున్నారన్నారు. వీసీ వారికి మా పూర్వ విద్యార్థుల తరపున సహాకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

# ఆవిష్కరణ మీది... ప్రోత్సాహం మాది..!




▶▶ మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ సమాజ ఉపయుక్తమైన కొత్త పరిశోధనలకు, ఆవిష్కరణలకు ఐఓసీఎల్ పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఇందుకోసం 400 కోట్లు ప్రత్యేక నిధిని సంస్థ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కొత్త ఆవిష్కరణలు, పేటెంట్లు దిశగా ఔత్సాహిక ఆచార్యులు, పరిశోధకులు పనిచేయాలన్నారు. ఇంధన రంగానికి ఉపయుక్తంగా నిలచే పరిశోధనలను తాము పెద్దెత్తున ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. గత ఐదు దశాబ్దాలుగా ఐఓసిఎల్‌కు చెందిన ప్రత్యేక రీసెర్చ్ డెవలప్‌మెంట్ సెంటర్ చేపడుతున్న పరిశోధనలు, ఆవిష్కరణలు వివరించారు. త్వరలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రీసెర్చ్ సెంటర్ తదితర అంశాలను వివరించారు. నెట్, గేట్ అర్హత సాధించిన పరిశోధకులకు తమతో కలసి పనిచేసే అవకాశం కల్పిస్తామన్నారు. అత్యుత్తమ పరిశోధన కేంద్రాలను కలిగి ఉన్న తమ సంస్థలో పనిచేసే అవకాశం కల్పిస్తామన్నారు. బయోమాస్ నుంచి గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, పెట్రోకెమికల్స్ –పాలిమర్స్, బయోటెక్నాలజీ, నానో టెక్నాలజీ తదితర రంగాలలో కలసి పనిచేయ డానికి అవసరం ఉన్న అంశాలను వివరించారు. ఏయూ విద్యార్థులు, పరిశోధకులు నూతన ఆలోచనలతో వచ్చే తాము నిర్వహించే స్టార్టప్ కార్యక్రమంలో పాల్గొనే అవ కాశం ఉంటుందన్నారు. స్టార్టప్‌ను పెద్దెత్తున ప్రోత్సహిస్తున్న విధానం వివరించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం అతిపెద్ద జ్ఞాన కేంద్రంగా నిలుస్తుందని, కలసి పనిచేయాలని ఆహ్వానించారు. రానున్న ఆరు నెలల కాలంలో తమకు కనీసం 8 పరిశోధన ప్రాజెక్టులకు దరఖాస్తు చేయాలని సూచించారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నూతన ఆలోచన లో పనిచేయడం, సమస్యలకు నూతన పరిష్కారాలు చూపడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఏయూలో ఇప్పటికే 20కిపైగా చెయిర్ ప్రొఫెసర్‌లు ఏర్పాటు అయ్యాయని వివరించారు. ఐఓసిఎల్‌తో తమ భాగస్వామ్యం మరింత బలోపేతం చేస్తామన్నారు. పరిశోధన రంగంలో కలసి పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఐపిఆర్ చెయిర్ డాక్టర్ హెచ్.పురుషోత్తం, ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరప్ప, డీన్ ఆచార్య కె.బసవయ్య, ఐఓసిఎల్ టెక్నాలజీ విభాగం ఇ.డి కన్నన్, ఆచార్యులు పాల్గొన్నారు.

# దేశంలో తొలిసారి.. ఏయూతో కలిసి..!



▶▶ మొదటి పేజీ తరువాయి

చెందిన నిపుణులు, ప్రతినిధులు, విద్యావేత్తలు, ఇండియన్ డ్రగ్ రెగ్యులేటరీ సభ్యులు, ఫార్మశీ పరిశోధకులు, విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఫార్మశీ రంగంలో ముడి ఔషధ ఉత్పత్తుల నుంచి ఔషధ తయారీ వరకు జరిగే విభిన్న దశల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం ఎంతో అవసరమన్నారు. ఏ దశలో ప్రమాణాలు, నాణ్యత లోపించినా ఆ ఔషధాలు వినియోగించడం జరగదన్నారు. భారతీయ ఫార్మ దిగ్గజ సంస్థలు తయారు చేసిన ఔషధాలను యుఎస్ ఎఫ్‌డిఏ పరిశీలించి అనుమతులు ఇస్తుందన్నారు. ఇంతటి ప్రముఖ సంస్థ అధిపతి తొలిసారిగా ఏయూకు విచ్చేయడం జరుగుతోందన్నారు. సదస్సులో పాల్గొనడానికి విభిన్న ఫార్మ సంస్థల అధిపతులు సైతం సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అమెరికాకు చెందిన వయాట్రిస్ గ్లోబల్ క్వాలిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దేవ పురాణం మాట్లాడుతూ ఔషధ రంగాన్ని ప్రభావితం చేసే ఎఫ్‌డిఏ అధిపతి, ఇతర సభ్యుల బృందం ఏయూకు రావడం ఎంతో ప్రతిష్టాత్మకమన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు. సదస్సు వివరాలతో కూడిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు బహూకరణ



## రోబోటిక్స్ రంగంలో రాణిస్తున్న ఏయూ పాఠశాల విద్యార్థులు

## అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆంగ్ల మాధ్యమం పాఠశాల విద్యార్థులు రోబోటిక్స్ రంగంలో అడుగులు వేస్తున్నారు. పూణేలో మార్చి 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే ఫస్ట్ టెక్ చాలెంజ్(ఎఫ్‌టిసి)కి ఏయూ పాఠశాల విద్యార్థులు 11 మంది ఎంపియ్యారు. వీరికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి చేతుల మీదుగా మూడు ల్యాప్‌టాప్‌లను మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ రహమాన్ దంపతులు బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్.ఏ రహమాన్ మాట్లాడుతూ తన కుమారుడు సమీర్, మనవడు బుధిల్ ఏయూ విద్యార్థులను రోబోటిక్ రంగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వారి ప్రోత్సాహం, సహకారంతో విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను అందించడం జరిగిందన్నారు. శిరీన్ రహమాన్ మాట్లాడుతూ భవిష్యత్ అంతా రోబోటిక్ రంగానిదేనని దీనిని గుర్తించి ఈ దిశగా విద్యార్థులను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీనికి ఏయూ సహకారం అందించడం జరిగిందన్నారు.ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులను ఎంపిక చేసుకుని వారికి ఆన్‌లైన్ విధానంలో అవసరమైన శిక్షణ అందిస్తూ రోబోటిక్ రంగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యే విధంగా ఎస్.ఏ రహమాన్ కుటుంబ సభ్యులు అందిస్తున్న సహకారం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిని అందిస్తోందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి.సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టెక్నోప్రెన్యూర్‌షిప్‌పై 6 రోజుల శిక్షణ




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** DPIIT-IPR చైర్, ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆంధ్రా యూనివర్సిటీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ & మీడియం ఎంటర్‌ప్రైజెస్ (NI-MSME) సహకారంతో టెక్నోప్రెన్యూర్‌షిప్ కోసం 6 రోజుల అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను 13 ఫిబ్రవరి 2013 నుండి నిర్వహిస్తోంది. ప్రోగ్రాం బ్యానర్‌ను ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ప్రొఫెసర్ హెచ్ పురుషోత్తం, డాక్టర్ అనింద ్యా రాయ్ చౌదరి, రవితేజ సమక్షంలో విడుదల చేశారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో గొప్పదని ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి అన్నారు. యువత వ్యాపారవేత్తలుగా మారే అవకాశాలపై అవగాహన కల్పించడం వల్ల అవి ఉపయోగపడతాయని తెలిపారు.

A-Hub, APIS, AMTZ, STPI, NRDC, IIMV, ఆంధ్రా యూనివర్శిటీ, IFCL, వైజాగ్ బయో వంటి శిక్షణా కార్యక్రమానికి ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థల నుండి ఉత్తమ రిసోర్స్ పర్సన్లను ఆహ్వానిస్తున్నట్లు కోర్సు కోఆర్డినేటర్ ప్రొఫెసర్ హెచ్ పురుషోత్తం తెలియజేశారు. ఎనర్జీ, విజయవంతమైన ఇంక్యుబేషన్, ఆల్కోవా భాగస్వాములు, దేశీయ కన్సల్టింగ్ మొదలైనవి టెక్నోప్రెన్యూర్‌షిప్‌ల ముఖ్యమైన విషయాలపై వ్యాపార వెంచర్‌లను ఎలా స్థాపించాలి మరియు వాటిని విజయవంతంగా నిర్వహించడం గురించి అనుభవజ్ఞులైన అభ్యాసకుల నుండి నేర్చుకోవడానికి యువతకు ఇది అద్భుతమైన అవకాశంగా తెలిపారు. ఇది గ్రాడ్యుయేషన్ ఎంపిక చేయబడిన స్టేషన్ అర్హులైన అభ్యర్థులకు వసతి అందించబడుతుంది. రిజిస్ట్రేషన్ ఫీజు లేదు. ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ వివరాల కోసం 9599229217ను ఫిబ్రవరి 10వ తేదీన లేదా అంతకు ముందు సంప్రదించవచ్చు.

# బహిరంగ కాలకృత్యాలు అంతం చేయాలి




## సీఎస్ఎస్ఈఐపి, ఏయూ ఆధ్వర్యంలో వర్క్ షాప్

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇన్‌క్లూజివ్ పాలసీ, (CSSEIP), ఆంధ్రా యూనివర్శిటీ ఈరోజు విశాఖపట్నంలోని నరవలో "బహిరంగ మలవిసర్జనను అంతం చేయడం" అనే అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహించింది. నరవలోని జామియా (ఇంగ్లీష్ మీడియం) పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆంధ్రా యూనివర్సిటీలోని ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రొఫెసర్ ఎ.నరసింహా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విశాఖపట్నం శివారు ప్రాంతమైన నరవ పట్టణీకరణ నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణానికి, పరిసరాలకు పేరుగాంచిందని అన్నారు. దోమలు కుట్టడం వల్ల మలేరియా, కలుషిత నీటి వల్ల కలరా, గాలి కాలుష్యం, కాలుష్యం కారణంగా ఇటీవలి కరోనా వైరస్ వస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు. సాధారణంగా సమాజానికి, హాజరైనవారు ఇంటి వద్ద మరుగుదొడ్ల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని, లేని వారు తమ ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అతను ప్రతి వ్యక్తి యొక్క ఆరోగ్యకరమైన జీవనం కోసం ఉత్తమ అభ్యాసాలు మరియు ప్రవర్తనా మార్పులపై నొక్కి చెప్పాడు మరియు ఈ సందేశాన్ని మరింత వ్యాప్తి చేయడానికి పాల్గొనేవారిని ప్రోత్సహించాడు. అంతకుముందు, కార్యక్రమానికి అధ్యక్షత వహించిన, ఆంధ్రా విశ్వవిద్యాలయంలోని CSSEIP డైరెక్టర్, Dr.P.సుబ్బారావు కార్యక్రమం యొక్క లక్ష్యాలను వివరించారు మరియు SHG మహిళలు మరియు సాధారణ ప్రజలు మరియు వారి కుటుంబ సభ్యులతో సహా "బహిరంగ మలవిసర్జన రహిత" గా ఉండాలని చైతన్యపరిచారు. గౌరవ అతిథి, జామియా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కరస్పాండెంట్ షేక్ ముతీర్ రెహమాన్ తమ పాఠశాల గురించి, ప్రస్తుత స్థితి గురించి మరియు పేద విద్యార్థులకు అందిస్తున్నట్లు వివరించారుబీ సమాజం వ్యాధి రహితంగా ఉండాలని, పరిశుభ్రమైన వాతావరణం అవసరమని పిలుపునిచ్చారు.గౌరవ అతిథి, డా.బి.నాగేంద్ర నాయుడు, అసిస్టెంట్. ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్, ఆంధ్రా మెడికల్ కాలేజ్, విశాఖపట్నం తన ప్రసంగంలో "బహిరంగ మలవిసర్జన రహితం" మరియు సాంప్రదాయ అడ్డంకులను ఛేదించడం మొదలైన వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. గౌరవ అతిథి డాక్టర్ వర ప్రసాద్, విశాఖపట్నంలోని ఆంధ్రా మెడికల్ కాలేజీలోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ మాట్లాడుతూ ఎక్కువ మంది పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించడం లేదని, దీనివల్ల రోగాలు వస్తాయని, ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ మిషన్ తర్వాత సమాజంలో వచ్చిన మార్పుల గురించి నరవ పారిశుద్ధ్య కార్యదర్శి డాక్టర్ జి.జగన్నాధరావు వివరించారు. బహిరంగ మలవిసర్జన వల్ల డయేరియా, కలరా తదితర వ్యాధులు కూడా వస్తాయని తెలిపారు. సంఘం సభ్యులు నరవ జోసెఫ్ రాజు, తానేటి బుజ్జి, అధ్యక్షుడు లక్ష్మీగోపాల్ నగర్, చుక్కా క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు. డా.జి.శాంత రావు, రీసెర్చ్ అసోసియేట్, CSSEIP, అధికారికంగా ధన్యవాదాలను ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం సిబ్బంది మరియు సుమారు 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూ (వీ) వీసీగా ఆచార్య వెంకటసుబ్బయ్య



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** జేఎన్‌టీయూ గురజాడ విజయనగరం విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఏయూ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం సీనియర్ ఆచార్యులు. డాక్టర్ కె. వెంకటసుబ్బయ్య నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువార్ ఉత్తర్వులు జారీ చేసింది. ఆచార్య వెంకటసుబ్బయ్య ఏయూ బీటెక్, ఎంటెక్, తోపాటు పీహెచ్‌డీ చేసారు. 1986లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరి 2006 నుంచి ప్రొఫెసర్‌గా 2018 నుంచి సీనియర్ ప్రొఫెసర్ విధులు నిర్వహిస్తున్నారు. 2014 లో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డును అందుకున్నారు. అదే ఏడాది ఏయూ నుంచి బెస్ట్ రీసెర్చ్ అవార్డును స్వీకరించారు. 2014లో రాష్ట్ర ప్రభుత్వం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ అందించే భారతరత్న మోక్షగుండం విశ్వేస్వరయ్య అవార్డు సైతం సాదించారు. ఏయూ అకడమిక్ సెనేట్ సభ్యుడిగా, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా, రీసెర్చ్ డెవలప్ మెంట్ విభాగం డీన్ గా ఏయూ డెవలప్ మెంట్ సెంటర్ గౌరవ డైరెక్టర్‌గా, విభిన్నపధవులు నిర్వహించారు. ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్ ఇండియా ఉపాధ్యక్షుడిగా ప్రస్తుతం సేవలు అందిస్తున్నారు. ఆయన పర్యవేక్షణలో 28 మంది పీహెచ్‌డీలు చేసి డాక్టరేట్ లు అందుకున్నారు.

# సామాజిక కార్యక్రమాలపై అవగాహన




ఏయూ న్యూస్, ఫిబ్రవరి : విద్యార్థులకు సామాజిక కార్యక్రమాలపై అవగాహన ఉండాలని ఏయూ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి పి.ఓ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినం పురస్కరించుకుని ఏయూ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు ఆధ్వర్యంలో విశాఖ బీచ్ రోడ్డులో క్యాన్సర్ అవగాహన ర్యాలిని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ ఆర్ బీచ్ నుంచి వైఎంసిఏ వరకు ర్యాలిని నిర్వహించి నట్లు తెలిపారు. ఈ ర్యాలిని ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున్ ప్రారంబించినట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు తోపాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఆంధ్రాయూనివర్శిటి విద్యార్థులు, వివిధ డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గోన్నట్లు తెలిపారు.



# ఏయూకు రూ.2 లక్షలు విరాళం

## సౌత్ ఇండియా విశ్వవిద్యాలయాల సమావేశానికి సహకారం అందించిన ఎస్‌బిఐ




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్వహిం చిన సౌత్ ఇండియా విశ్వవిద్యా లయాలు ఉపకులపతుల సమావే శానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంధ్రవిశ్వవిద్యాలయం (సౌత్ క్యాంపస్) బ్రాంచ్ రూ 2లక్షలు విరాళంగా అందించింది. సమావేశ నిర్వహణకు సహకారం అందిసా_్తమని గతంలోనే తెలియజేసిన బ్యాంక్ అధికారులు, చెప్పిన విధంగా రూ 2 లక్షలు విరాళాన్ని అందించారు. ఏయూ పూర్వ రిజి స్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌కు ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ జంధ్యాల అపర్ణ రూ 2 లక్షల చెక్‌ను అందజేసారు. అనంతరం చెక్‌ను ఆచార్య కృష్ణమోహన్, రిజిస్ట్రార్ కార్యాలయానికి అందజేశారు.

# విద్యా తరంగిణి హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా వినుత



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యభవన్ భవన్‌ని విద్యార్థినుల హాస్టల్‌గా మార్పు చేసి విద్య తరంగిణి హాస్టల్‌గా మార్పు చేసారు. ఈ హాస్టల్ ఇంచార్జి చీఫ్ వార్డెన్‌గా ఏయూ అప్లయిడ్ మేథమేటిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.వినూత నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు నుంచి ఉత్తర్వులు స్వీకరించారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు పాల్గొన్నారు.

# ఏయూ నాన్ టీచింగ్ వాలీబాల్ జట్టు ప్రతిభ



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం నాన్‌టీచింగ్ స్టాఫ్ వాలీబాల్ జట్టు ఇటీవల ఉదయపూర్ ఎం.ఎస్.యూనివర్శిటికి లో జరిగే వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గోంది. ఈపోటీలు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకూ జరిగాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయం వాలీబాల్ జట్టు వివిధ యూనివర్శిటిలపై విజయం సాదించి ప్రథమ స్థానంలో నిల్చింది.దేశ వ్యాప్తంగా 9 యూనివర్శిటిలకు చెందిన నాన్ టీచింగ్ స్టాఫ్ వాలీబాల్ జట్లు పాల్గోన్నట్లు ఏయూ నాన్ టీచింగ్ స్టాఫ్ వాలీబాల్ జట్టు కెప్టెన్ పి. శ్రీను తెలిపారు. జట్టులో ఎన్. మల్లీశ్వరరావు, సిహెచ్ మనోహర్, రమణ, బానుప్రసాద్, నాగశ్రీను, రాంజీ, మౌత్, రమేష్ రవి తదితరులు ఉన్నారన్నారు. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వాలీబాల్ జట్టును అభినందించారు.

# ఏయూ మహిళల క్రికెట్ జట్టు సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి పోటీల్లో ద్వితీయ స్థానం

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళల క్రికెట్ జట్టు సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్శిటిలో ద్వితీయ స్థానంలో నిల్చింది. మైసూర్ జేఎస్ఎస్ సైన్స్ అండ్ టెక్నాలజి యూనివర్శిటిలో జరిగిన ఈ దక్షిణభారతఅంతర విశ్వవిద్యాలయాల మహిళల క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనర్స్ యూనివర్సిటి ఆఫ్ కోట్టాంతో తలపడి స్వల్ప పరుగులతో పరాజయం తో ద్వితీయ స్థానంలో నిల్చింది. ఈసందర్భంగా ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్. విజయమమోహన్ క్రీడాకారులను అభినందించారు. ఆల్ ఇండియా






ఇంటర్ యూనివర్శిటి పోటీలకు ఏయూ మహిళల క్రికెట్ జట్టు క్వాలిఫై అయిందని ఈపోటీల్లో కూడా ప్రతిభ సాదించి వర్సిటికి మంచి పేరు తేవాలన్నారు. ఈంసదర్భంగా క్రీడాకారులను అభినందించారు. అలాగే ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి, గీతం పూర్వ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ క్రీడాకారులను అభినందించారు.

# ఏయూ స్కేటింగ్ జట్టుఎంపిక

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం పురుషుల, మహిళల స్కేటింగ్ జట్టు ఎంపిక జరిగింది. విఎంఆర్‌డిఎ స్కేటింగ్ రింక్ లో జరిగిన ఎంపికలలో వివిధ కళాశాలలకు చెందిన సేటింగ్ క్రీడాకారులు వివిధ కేటగిరీల్లో ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సస్ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్ పాల్గోని ఎంపికయిన క్రీడాకారులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి 19 వరకు విఎంఆర్‌డి స్కేటింగ్ రింగ్ లో స్కేటింగ్ అసోసియేషన్ సహకారంతో ఆంధ్రాయూనివర్సిటి వేదికగా ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి స్కేటింగ్ పోటీలు నిర్వహించనున్నామన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్నా వివిధ యూనివర్శిటి క్రీడాకారులు ఈపోటీల్లో పాల్గోంటారన్నారు.



# టార్గెట్‌బాల్ పోటీల్లో ఏయూ పురుషులజట్టు ఛాంపియన్




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం పురుషుల, టార్గెట్ బాల్ జట్టు ఛాంపియన్ గా నిల్చింది. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి టార్గెట్ బాల్ పురుషుల పోటీలు గీతం డీమ్డ్ యూనివర్శిటిలో ఈనెల 8 నుంచి 10 వరకు జరిగాయి. ఈపోటీల్లో ఆంధ్రవిశ్వవిద్యాలయం పురుషుల జట్టు అత్యధిక పాయింట్లు టోర్నమెంట్ విజేతగా నిల్చింది. ఈనెల 10 వ తేదీ ఫైనల్స్ జరిగాయి. ఆతిధ్య గీతం విశ్వవిద్యాలయం ద్వితీయ స్థానంలోను,ఓపిజెఎస్ యూనివర్శిటి తృతీయస్థానంలోను, జిఎల్ఎ యూనివర్శిటి నాల్గవ స్థానంలో నిల్చాయి. దేశ వ్యాప్తంగా 29 యూనివర్శిటి జట్లు టార్గెట్ బాల్ పురుషుల టోర్నమెంట్ లో పాల్గోన్నట్లు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ డైరెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా విజేతలకు గీతం డీమ్డ్ యూనివర్శిటి, అధికార్లు ట్రోఫీలను అందించారు. వివిధ యూనివర్శిటికోచ్‌లు మేనేజర్లు పాల్గోన్నారు.

# ఏయూ పురుషుల బేస్‌బాల్ జట్టు ఎంపిక

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం బేస్‌బాల్ పురుషుల జట్టు ఎంపిక జరిగింది. ఈసందర్భంగా ఏయూ జిమ్నాజియంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. పల్లవి క్రీడాకారులను అభినందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 18 వరకు గౌహతిలో గ్లోబల్ యూనివర్శిటిలో పురుషుల బేస్‌బాల్ పోటీలు జరుగుతాయన్నారు. ఈపోటీల్లో ఆంధ్రవిశ్వవిద్యాలయం తరపున ఆడుతున్న క్రీడాకారులు ప్రతిభ సాదించి వర్సిటికి మంచి పేరు తేవాలన్నారు.అలాగే క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. బేస్‌బాల్ కోచ్ గోన్నా వ్యాయామ విద్యా కళాశాల ఫ్యాకల్టీ డాక్టర్ కరుణ మాట్లాడుతూ బేస్‌బాల్ జట్టు వారం రోజులు పాటు కోచింగ్ ఇవ్వడం జరిగిందని, ప్రతిభ గల క్రీడాకారులుగా తీర్చిదిద్దామన్నారు. వీరంతా ఏయూ ఎఫిలియేషన్ కళాశాలలకు చెందిన చెందిన క్రీడాకురులు గా తెలిపారు. వీరందరికి క్రీడాదుస్తులు అందివ్వడం పట్ల విబాగం హెడ్ డాక్టర్ పల్లవి కృతజ్ఞతలు తెలిపారు.




Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422